జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఖమ్మం
గురువారం | 30 | అక్టోబర్ | 2025 ◆ పేజీలు : 5





# మొంథా తూఫాన్ పట్ల... ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి

**అధికారులు ఎగువ నుండి వచ్చే వరదను ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ ముందస్తు చర్యలు చేపట్టాలి**

- **ముంపుకు గురి అయ్యే ప్రాంతాలను గుర్తించి, ఆయా ప్రాంతాల ప్రజలకు పునరావాస కేంద్రాల ఏర్పాటు చేయాలి**
- **అత్యవసర సమయాల్లో ఫిర్యాదు చేసేందుకు కలెక్టరేట్ లో 1077, 9063211298 టోల్ ఫ్రీ నెంబర్**
- **ఖమ్మం నగరం, పెద్దతండా మున్నేరు పరివాహక ప్రాంతాలలో పర్యటించి ఎగువ నుంచి ప్రవహించే వరద ప్రవాహాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్**

## జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి :** స్థానిక ఎగువ ప్రాంతాల నుండి వచ్చే వరదతో మున్నేరు వరద ప్రవాహం పెరుగుతున్న నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు, సిబ్బంది మరింత అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.మొంథా తూఫాను ప్రభావంతో మున్నేరు నది పరివాహక ప్రాంతాలలో ముందస్తు జాగ్రత్తల కోసం బుధవారం ఖమ్మం నగరంలోని కాల్వఒడ్డు, మున్నేరు ఘాట్, గణేష్ నిమర్జన ఘాట్, బొక్కలగడ్డ, ఖమ్మం రూరల్ మండలంలోని జలగంనగర్,కేబీఆర్ నగర్, గ్రీన్ కాకతీయనగర్ తదితర ప్రాంతాలలో జిల్లా కలెక్టర్, మున్సిపల్ కమీషనర్ అభిషేక్ ఆగస్త్య తో కలిసి పర్యటించారు.మున్నేరు బ్రిడ్జి వద్ద వరద ప్రవాహాన్ని, నీటిమట్టం స్థాయిని కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మున్నేరు పరిసర ప్రాంతాలు బొక్కలగడ్డలో స్థానిక ప్రజలతో కలెక్టర్ ముచ్చటిస్తూ, భారీ వర్షాలతో ఎగువ జిల్లాల నుండి మున్నేరు వరద పెరుగుతున్నందున అందరూ జాగ్రత్తగా ఉండాలని, అధికారులకు సహకరించాలని,వరద ఎప్పటికప్పుడు గమనించుకోవాలని సూచించారు. మున్నేరు వరద ముంపు ప్రాంతాల్లో నీటి మట్టం పెరుగుతున్న దృష్ట్యా అక్కడి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు, అవసరమైన సహాయక చర్యలు చేపట్టాలని సంబంధిత విభాగాల అధికారులు, సిబ్బంది సిద్ధంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ మొంథా తూఫాను ప్రభావంతో ఎగువ ప్రాంతంలో వర్షాలు కురుస్తుండటంతో మున్నేరుకి వరద ముప్పు పెరుగుతుందని, ప్రస్తుతం ఖమ్మం వద్ద మున్నేరు 17 అడుగుల మేర ప్రవహిస్తోందని

మిగతా 2 లో...

# పంట నష్టం పై వ్యవసాయ శాఖ అధికారులు నివేదికలు సిద్ధం చేయాలి

**ఖమ్మం భద్రాద్రి కొత్త గూడెం జిల్లా కలెక్టర్లతో మాట్లాడిన మంత్రి తుమ్మల**



**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి :** స్థానిక మొంథా తుఫాన్ ప్రభావంతో ఖమ్మం భద్రాద్రి కొత్త గూడెం జిల్లాల్లో బుధవారం,గురువారం భారీ వర్షాలు కురుస్తాయని రైతులు అప్రమత్తంగా ఉండాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రకటించారు.ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా పత్తి రైతులకు తీవ్ర నష్టం వాటిల్లిందని చేలల్లో ఉన్న పత్తి రైతులు సేకరించే దశలో ,తుఫాన్ ప్రభావంతో చేతికి అందే దశలో పత్తి తడిచి నష్టం వాటిల్లిందని మంత్రి తుమ్మల ఆవేదన వ్యక్తం చేశారు.ఇళ్లలో ఉన్న పత్తిని తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని రైతులకు సూచన చేశారు. వరి కోతలు వాయిదా

మిగతా 2 లో...

# మొంథా తుఫాన్ దాటికి... కూలిన ఇల్లు...

## నిరాశ్రయులు అయిన వృద్ధ దంపతులు..

**కల్లూరు, అక్టోబర్ 29, ప్రజాజ్యోతి:** కల్లూరు మండలం చంద్రుపట్ల గ్రామం పంచాయతీలో మొంథా తుఫాను కారణంగా వజ్రాల సత్యనారాయణ చారి రాధమ్మ దంపతుల నివాసం ఉంటున్న ఇల్లు సగభాగం కుప్పకూలింది. చంద్రుపట్ల గ్రామంలో మొంథా తుఫానులో మంగళవారం రాత్రి నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షం మరియు భారీగా వీచే గాలుల మిగతా 2 లో...





# మొంథా తుఫాన్ తో... కుదేలైన రైతాంగం...

- రైతుల ఆశలను నీటి పాలు చేసిన తుఫాన్
- మోకాళ్ళ లోతు నీట మునిగిన వరి క్షేత్రాలు.

**కల్లూరు అక్టోబర్ 29, ప్రజాజ్యోతి**

కల్లూరు మండల వ్యాప్తంగా మిర్చి, పత్తి, వరి ,పంట రైతులకు భారీ గా నష్టపోయిన రైతాంగం నిరంతర శ్రామికులు ఆరు కాలం శ్రమతో పంట చేతికి వస్తున్న తరుణంలో రైతుల కష్టాన్ని నేలపాలు చేసింది. మొంథా తుఫాను మంగళవారం రాత్రి నుండి తీవ్రమైన భారీ గాలులతో అకస్మాత్తుగా కుండ పోత వానతో పంట చేతికి రాకుండా మోకాళ్ళ లోతు నీటిలో

మిగతా 2 లో...



## మొంథా తూఫాన్ పట్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి



(మొదటి పేజీ తరువాయి...)

మరో రెండు అడుగులు పెరిగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నామని తెలిపారు.అధికార యంత్రాంగం అంతా అప్రమత్తంగా ఉన్నామని, ఎలాంటి అత్యవసర పరిస్థితులు తలెత్తిన వెంటనే స్పందించేలా ఏర్పాట్లు చేశామని అన్నారు. ప్రజలు అనవసరంగా ముంపు ప్రాంతాల్లో తిరగవద్దని కోరారు. వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున జిల్లాలోని అన్ని శాఖల అధికారులతో పూర్తి సంసిద్ధతతో స్థానికంగా ఉంటూ మరింత అప్రమత్తంగా ఉండాలన్నారు. నీటిపారుదల, రెవెన్యూ, పంచాయతీ, మున్సిపల్, పోలీస్ శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో ఎప్పటికప్పుడు నీటిమట్టం అంచనా వేస్తూ అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.వరద పెరిగే అవకాశం ఉన్నందున మున్నేరు నది, బ్రిడ్జి ల పైకి ప్రజలు అనవసరంగా రావద్దని, ఎప్పటికప్పుడు లోతట్టు ప్రాంతాల ప్రజలందరూ జాగ్రత్తలు పాటించాలని కలెక్టర్ సూచించారు.ఈ సందర్భంగా కలెక్టర్ వెంట ఏదులాపురం మున్సిపల్ కమీషనర్ శ్రీనివాస రెడ్డి, ఖమ్మం నగరపాలక సంస్థ సహాయ కమీషనర్ అనిల్ కుమార్, ఖమ్మం అర్బన్ మండల తహసీల్దార్ సైదులు, రూరల్ తహసీల్దార్ రాంప్రసాద్,మున్సిపల్,పోలీస్,ఇరిగేషన్ శాఖల అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## పంట నష్టం పై వ్యవసాయ శాఖ అధికారులు నివేదికలు సిద్ధం చేయాలి

(మొదటి పేజీ తరువాయి...)

వేసుకోవాలని తెలిపారు.ఖమ్మం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో తుఫాన్ వల్ల నష్ట పోయిన పత్తి వరి ఉద్యాన పంటలకు జరిగిన నష్టంపై వ్యవసాయ శాఖ అధికారులు ఎప్పటికప్పుడు నివేదికలు సిద్ధం చేయాలనీ ఆదేశాలు జారీ చేశారు.సీసీఐ కేంద్రాల్లో మార్కెట్ యార్డ్స్ లో ఉన్న పత్తి తడవకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని మార్కెటింగ్ అధికారులను మంత్రి తుమ్మల అప్రమత్తం చేశారు.ఖమ్మం నగరంలో లోతట్టు ప్రాంతాల్లో వరద నీరు నిలవకుండా మున్సిపల్ సిబ్బంది అలర్ట్ గా ఉండాలని మున్సిపల్ కమీషనర్ కు దిశా నిర్దేశం చేశారు మంత్రి తుమ్మల.రైతులు వ్యవసాయ కూలీలు వాగులు వంకలు దాటకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, పశువులు కాపరులు అప్రమత్తంగా ఉండాలని దెబ్బతిన్నకల్వర్టు లు,వాగులు పొంగుతున్నలో లెవెల్ కాజ్ వే ల వద్ద స్థానిక పోలీస్ సిబ్బంది చర్యలు తీసుకోవాలని మంత్రి తుమ్మల తెలిపారు.వర్షాలు తగ్గాక పూర్తి స్థాయిలో పంట నష్టం వివరాలు అందాక ప్రభుత్వం రైతులని ఆదుకుంటుందని మంత్రి తుమ్మల వెల్లడించారు.

## మొంథా తుఫాన్ దాటికి కూలిన ఇల్లు



(మొదటి పేజీ తరువాయి...)

కారణంగా బుధవారం ఉదయం 6 గంటల సమయంలో వృద్ధ దంపతులు నివసిస్తున్న ఇల్లు సగభాగం కూలిపోయింది. ఈ సంఘటనలో ప్రాణనష్టం తప్పి నిరాశ్రయులైన దంపతులు. స్థానికులు వెంటనే స్పందించి సహాయం చేయడంలో నిమగ్నమై వేరే చోట ఆశ్రయము కల్పించారు. ఈ విషాద ఘటన తెలుసుకున్న గ్రామపంచాయతీ సెక్రటరీ లక్ష్మణ్ మరియు గ్రామ పాలన అధికారి మహేష్ లు స్పందించి జరిగిన నష్టాన్ని అంచనా వేసి తగిన సమాచారంతో ఉన్నత అధికారులకు తెలియజేశారు.ఈ సంఘటనలో స్థానిక గ్రామస్తులు పాల్గొనడంతో వృద్ధాప్యంలో జీవనం సాగిస్తున్న వజ్రాల సత్యనారాయణ చారికి భార్య రాధమ్మకు తగిన నష్టపరహారం అందించాలని ప్రభుత్వము స్థానిక ప్రజా నాయకులు మండల అధికారులు తమ వంతు బాధ్యతగా వ్యవహరించి ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో పోట్రు వెంకటేశ్వర రావు, సత్యనారాయణ కాటమనేని రాజేశ్వరరావు, నెల్లూరు శ్రీనివాసరావు, గ్రామపంచాయతీ సిబ్బంది అర్జున్ రావు తదితరులు పాల్గొన్నారు.

# అత్యవసర సమయాల్లో కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1077 ను సంప్రదించాలి

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
- కంట్రోల్ రూమ్ నెంబర్ పై పత్రికా ప్రకటన విడుదల చేసిన జిల్లా కలెక్టర్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** స్థానిక తుఫాన్ నేపథ్యంలో ఖమ్మం జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్న దృష్ట్యా జిల్లా వ్యాప్తంగా ప్రజలు ఏదైనా అత్యవసర పరిస్థితులు,సమస్యలకు వెంటనే కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1077 కు కాల్ చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టిబుధవారం ఒక ప్రకటనలో కోరారు.వాతావరణ శాఖ సూచనల ప్రకారం బంగాళాఖాతంలో ఏర్పడిన మొంథా తుఫాన్ కారణంగా మన ఖమ్మం జిల్లాలో అక్టోబర్ 29, 30 తేదీలలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అన్నారు.తుఫాన్ నేపథ్యంలో కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని, వరద సహాయక చర్యలో భాగంగా జిల్లా వ్యాప్తంగా ప్రజలు ఏదైనా ప్రమాదాల్లో చిక్కుకుంటే వెంటనే కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1077 కు ఫోన్ చేయాలని అన్నారు.వరదలు, భారీ వర్షాలకు సంబంధించి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు ఉన్న వెంటనే కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1077, సెల్ ఫోన్ నెంబర్ 9063211298 నెంబర్లకు ఫోన్ చేసి ఫిర్యాదు అందించాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.



## మొంథా తుఫాన్ తో కుదేలైన రైతాంగం...



(మొదటి పేజీ తరువాయి...)

మునిగి సంఘటన కల్లూరు మండల రైతులకు భారీ నష్టాన్ని కలిగించింది.కల్లూరు మండలంలోని అన్ని గ్రామాలలో వరి పంటలకు తీవ్ర నష్టాన్ని కలిగించింది. మండలంలో తుఫానుకు పత్తి, వరి, మిర్చి రైతులకు భారీ నష్టం కలిగించింది. మండల పరిధిలోని రఘునాథ గూడెం గ్రామానికి చెందిన శీలం హుస్సేన్ రెడ్డి తనకున్న 12 ఎకరాలలో చేతికొచ్చిన పంట మోకాళ్ళ లోతు నీటిలో మునిగి పంట నీటి పాలు కావడంతో ఆ బాధ వర్ణనాతీతంగా పెట్టిన పెట్టుబడులు చేసిన కష్టం వృధా అంటూ వాపోయారు. భారీ తుఫాను వల్ల ఇంత నష్టం జరుగుతుందని కలలో కూడా ఊహించలేదు అంటూ ఆ రైతు ఆత్మస్థైర్యం కోల్పోయారు, ప్రణాళికా పరంగా 24 గంటల్లో కోయాల్సిన వరి పంట నీటిపాలు కావటం భారీ ఈదురు గాలులకు పంట పూర్తిగా మునిగిపోవడం భారీ వరదల కారణంగా నష్టం వాటిల్లడంతో రైతులు తమ ఆవేదన వ్యక్తం చేశారు . తక్షణమే అధికారులు స్పందించి కల్లూరు మండలం రైతాంగానికి జరిగిన నష్టాన్ని అంచనా వేసి రైతులకు సహాయాన్ని అందించాలని కోరుకుంటూ కల్లూరు మండల అధికారులను వేడుకున్నారు.కల్లూరు మండల వ్యాప్తంగా పత్తి ,మిర్చి, వరి పంటలకు భారీ నష్టాన్ని ఈ తుఫాను ప్రభావం వలన రైతుల ఆశలను అడియాసలు చేసిందంటూ వెంటనే అధికారులు స్పందించి తుఫాను విపత్తు నివేదికను ఉన్నత స్థాయి అధికారులకు అందించి పంట నష్టాన్ని అంచనావేసి కల్లూరు మండల రైతాంగానికి జరిగిన నష్టనివారణకు తగిన సాయం అందించి మండల రైతాంగాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

## కొణిజర్ల మండలం లాలాపురం తీగలబంజారా వద్ద గల పగిడేరు వాగు వరద ప్రవాహన్ని పరిశీలించిన పోలీస్ కమిషనర్ సునీల్ దత్

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సూచించారు.బుధవారం కొణిజర్ల మండలం లాలాపురం తీగలబంజారా వద్ద గల పగిడేరు వాగు వరద ప్రవాహన్ని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సందర్శించారు.కొనిజర్ల మండలం అంజనాపురం వద్ద నిమ్మవాగులో డీసీఎం వ్యాన్ పడిపోవడంతో స్థానిక పోలీసులను ఎన్ డి ఆర్ ఎఫ్ బృందలను అప్రమత్తం చేశారు.జిల్లాలో రెండు రోజులు గా కురుస్తున్న వర్షాలకు వాగులు ఉధృతంగాప్రవహిస్తుండటంతో నీట మునిగిన రోడ్లను దాటే ప్రయత్నం చేయవద్దని విజ్ఞప్తి చేశారు.ఎగువ ప్రాంతంలో అధిక వర్షాల మూలంగా మున్నేరు వరద ఉధృతి పెరిగే అవకాశాన్ని దృష్టిలో పెట్టుకొని అధికారులను అప్రమత్తం చేశామని తెలిపారు. ప్రజలు కూడా అపప్రమత్తంగా ఉండాలని, తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.





# రఘునాథ పాలెం పోలీస్ స్టేషన్ పోలీస్ వారి విజ్ఞప్తి

- భారీ వర్షాల నేపథ్యంలో మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
- సీఐ ఉస్మాన్ షరీఫ్



**రఘునాథపాలెం ప్రజా జ్యోతి**
ఖమ్మం జిల్లా రఘునాథపాలెం మండలం జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సీఐ ఉస్మాన్ షరీఫ్ సూచించారు.మొంథా తుపాన్ తీవ్రత దృష్ట్యా అప్రమత్తంగా ఉండండి.ఇప్పటికే మన ఊరు చెరువులు, కుంటలు నిండుకుండాలా ఉన్నాయి.వాగులు, వంకల దాటే రహదారులపై ప్రయాణాలు చేయకండి.మత్స్యకారులు చేపల వేటకు వెళ్లకుండా ఉండండి.అత్యవసర పరిస్థితులు తప్ప ఇళ్ల నుండి బయటకు రావొద్దు. విద్యుత్ తీగలు, పగిలిన స్తంభాలు, నీటి ప్రవాహాలు ఉన్న ప్రదేశాలకు దూరంగా ఉండండి,వర్షం కురుస్తున్నప్పుడు చెట్ల కింద ఉండొద్దు, నదులు, కాలువలు, చెరువులు, ప్రవాహాల వద్ద అప్రమత్తంగా ఉండాలి.ఈ కొరకు 100కు సదరు నెంబర్ నకు తెలియజేయవలసినదిగా కోరారు. ప్రభుత్వం విద్యార్థులకు సెల వు ప్రకటించడంతో ఈ రెండు రోజులు తల్లిదండ్రులు పిల్లలపై శ్రద్ధ వహించి బయటకు వెళ్లకుండా తగు జాగ్రత్తలలో ఉండాలని మండల ప్రజలకు సీఐ ఉస్మాన్ షరీఫ్ తెలియజేశారు.

## విద్యుత్ పట్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి

- విద్యుత్ శాఖ ఏఈ గడ్డం నరేందర్ రెడ్డి



**తిరుమలాయపాలెం, అక్టోబర్ 29, ప్రజా జ్యోతి :** మొంథా తుపాను ప్రభావంతో కుండపోతగా కురుస్తున్న అతి భారీ వర్షాల నేపథ్యంలో విద్యుత్ వినియోగదారులందరు అప్రమత్తంగా ఉండాలని తిరుమలాయపాలెం ఎలక్ట్రిసిటీ ఇంజనీర్ గడ్డం నరేందర్ రెడ్డి స్పష్టం చేశారు . భారీ వర్షాల వలన విద్యుత్ ప్రమాదాలు చోటు చేసుకునే అవకాశం ఎక్కువగా ఉంటుంది కనుక కాబట్టి విద్యుత్ వినియోగదారులందరు అత్యంత అప్రమత్తతతో ఉండి అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని కోరుతున్నామన్నారు.వర్షాలు పడుతున్న సమయంలో, లేదా తడి ప్రదేశాల్లో తడిగా ఉన్న చేతులతో స్విచ్ లు, మీటర్లు, ప్లగ్ లు లేదా వైర్లు తాకకండి.ఎక్కడైనా తెగిపోయిన విద్యుత్ తీగలు కనిపించినప్పుడు వాటి దగ్గరికి వెళ్లకుండా, వెంటనే మీ సమీప లైన్ మన్ కి లేదా 1912 టోల్ ఫ్రీ నంబర్ కి సమాచారం ఇవ్వండి. తక్కువ ఎత్తులో వెళ్లే విద్యుత్ తీగల కింద వాహనాలు నడపకండి, పశువులను తీసుకెళ్లకండి.పిల్లలను విద్యుత్ పరికరాల దగ్గర ఆడనీయకుండా దూరంగా ఉండేటట్లు చూడాలి, పొలాల్లో లేదా బోర్ వెల్ ల వద్ద పనిచేసే సమయంలో తడి నేలపై నిలబడి విద్యుత్ మోటార్ స్విచ్ లు ఆన్/ఆఫ్ చేయకండి.విద్యుత్ పరికరాల్లో తడినీరు ఉంటె వాటిని వినియోగం నుండి తొలగించండి వరద ప్రభావిత ప్రాంతాల్లో నీటిలో మునిగిన విద్యుత్ పరికరాలను తాకకుండా ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని తిరుమలాయపాలెం ఎలక్ట్రిసిటీ ఇంజనీర్ గడ్డం నరేందర్ రెడ్డి తెలిపారు.

## నీటా మునిగిన వరి పంట పొలాలను పరిశీలించిన అధికారులు

- మండల వ్యవసాయ శాఖ అధికారి రామడుగు వాణి



**పాలేరు ఆర్సి అక్టోబర్ 29 ప్రజాజ్యోతి** కూసుమంచి మండలంలోని పోచారం, హట్యతండా, పెరికసింగారం జక్కేపల్లి గ్రామాలలో వర్షాలకు దెబ్బతిన్న వరి పొలాలను మండల వ్యవసాయ అధికారి రామడుగు వాణి సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పొలంలో నీటిని వెంటనే తీసివేయాలని , గింజ తయారై కోతకు సిద్ధంగా ఉన్న పొలాలు నీట మునిగినట్లయితే , లీటరు నీటికి 50 గ్రాములు చొప్పున ఉప్పును కలిపి ఆ ద్రావణాన్ని పిచికారి చేసినట్లయితే గింజలు మొలకెత్తకుండా ఉంటాయని రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు సాయిరాం, నవీన్ ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## పునరావాస కేంద్రానికి తరలింపు



**తల్లాడ, అక్టోబర్ 29 (ప్రజా జ్యోతి ):** తల్లాడ మండలం లోని అన్నారు గూడెం గ్రామంలో ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షానికి ఇళ్లల్లోకి నీరు చేరిన వారిని స్థానిక అధికారులు పునరావాస కేంద్రానికి తరలించారు. గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల వద్ద వారికి పునరావాసం కల్పించి సౌకర్యాలు ఏర్పాటు చేశారు. గ్రామ కార్యదర్శి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో గ్రామ పెద్దల సూచనల మేరకు ఇళ్లల్లోకి నీరు వచ్చి ఉండలేని వారిని కేంద్రానికి తరలించారు. అదేవిధంగా ఉదయం మండల అధికారులు గ్రామాన్ని సందర్శించి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారా అనే విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఇళ్లల్లోకి నీరు వచ్చి ఉంటే కేంద్రానికి వచ్చి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## డి ఈ ఈ టి వేదికను నిరుద్యోగ గిరిజన యువతీ, యువకులు వినియోగించుకోవాలి

- జిల్లా గిరిజన సంక్షేమ అధికారిణి విజయలక్ష్మి

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** డి ఈ ఈ టి వేదికను నిరుద్యోగ గిరిజన యువతీ, యువకులు వినియోగించుకోవాలని జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారిణి ఎన్. విజయలక్ష్మి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.నిరుద్యోగ గిరిజన యువతీ, యువకులకు, ఉద్యోగార్థులకు తెలంగాణా డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్ డి ఈ ఈ టి ఆన్‌లైన్ వెబ్ సైట్ https://deet.telangana.gov.in ప్లాట్ ఫామ్ ద్వారా ఉపాధి అవకాశాలను కల్పిస్తుందని,ఖమ్మం జిల్లా నందు ఆసక్తి గల నిరుద్యోగ గిరిజన యువతీ యువకులు, ఎస్టీ ఉద్యోగార్ధులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారిణి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ ప్రతిభా పురస్కారం అందుకున్న గిరిజన గురుకుల ప్రతిభా పాఠశాల విద్యార్థి





**రఘునాథ పాలెం ప్రజా జ్యోతి:** రఘునాథపాలెం మండలం ఇల్లందు రోడ్ లో గల గిరిజన గురుకుల ప్రతిభా పాఠశాల విద్యార్థి డేగావత్ సంజీవ్ శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ ప్రతిభా పురస్కారాన్ని అందుకున్నాడు. ప్రభుత్వ పాఠశాలలో చదివి ఉత్తమ ప్రతిభ కనబరిచిన పదవ తరగతి నిరుపేద విద్యార్థులకు సామాజిక సేవా దృక్పథంతో ప్రముఖ శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని నియోజకవర్గాల పరిధిలో విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు పేరిట 30 వేల రూపాయల నగదుతో ప్రోత్సాహకాలను అందించారు. ఖమ్మం నియోజకవర్గ పరిధి నుండి గిరిజన గురుకుల ప్రతిభా పాఠశాల రఘునాథపాలెం విద్యార్థి డేగావత్ సంజీవ్ 576 మార్కులతో మండల టాపర్ గా నిలిచాడు. మహబూబ్ నగర్ జిల్లా నవాబ్ పేట మండలం కొల్లగట్టు తండా వాసులయిన శంకర్ మంగమ్మ దంపతుల కుమారుడైన సంజీవ్ గురుకులం సీటు పొంది ఎనిమిదవ తరగతి నుండి పదవ తరగతి వరకు విద్యనభ్యసించాడు. తండ్రి చనిపోయినా తల్లి కష్టాన్ని గుర్తించి చదువులో ఉత్తమ ప్రతిభ ఫలితాలను కనబరిచాడు. ప్రస్తుతం మహబూబ్ నగర్ లో ట్రిపుల్ ఐటీ కళాశాలలో సీటు పొంది చదువును కొనసాగిస్తున్న సంజీవ్ ను పాఠశాలకు ప్రత్యేకంగా పిలిపించి ప్రిన్సిపాల్ మల్లెల బాలస్వామి, వైస్ ప్రిన్సిపాల్స్ నరసింహారావు,శ్రీనివాసు,ఉపాధ్యాయులు శాలువాతో సత్కరించి నగదు ప్రోత్సాహకాన్ని అందించి అభినందనలు తెలిపారు.

## ఖమ్మం నగరంలో వర్షపునీరు నిలిచిన ప్రదేశాలను మున్సిపల్ కమిషనర్ పరిశీలన





**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** స్థానిక మొంథా తూఫాను దృష్ట్యా గత రాత్రి నుంచి కురుస్తున్న వర్షాల కారణంగా ఖమ్మం నగర పాలక సంస్థ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో వర్షపు నీరు నిలిచిపోయి ప్రజల రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడిన నేపథ్యంలో, మున్సిపల్ కమిషనర్ గారు వెంటనే స్పందించి సంబంధిత అధికారులకు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.మున్సిపల్ అధికారులు యంత్రాలతో పాటు మ్యాన్ పవర్ ను వినియోగించి నీరు నిలిచిన ప్రదేశాల్లో బయటకు వెళ్లేలా చర్యలు చేపట్టారు.కమిషనర్ స్వయంగా సందర్శించి తగు సూచనలు ఇచ్చారు.అదేవిధంగా,మున్నేరు పరివాహ ప్రాంతాల్లో వర్షపాతం కారణంగా నీటి ప్రవాహం పెరుగుతున్న పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని,మున్నేరు పరివాహ ప్రాంత ప్రజలను సురక్షితంగా ఉంచేందుకు రిహాబిలిటేషన్ సెంటర్ ఏర్పాటు చేయాలని కమిషనర్ ఆదేశించారు.రిహాబిలిటేషన్ సెంటర్‌లో అవసరమైన సదుపాయాల ఏర్పాట్లను కమిషనర్ పరిశీలించారు.ప్రజల భద్రత, సౌకర్యాలను దృష్టిలో ఉంచుకొని మున్సిపల్ సిబ్బంది 24 గంటలు అప్రమత్తంగా అప్రమత్తంగా ఉంటారని కమిషనర్ తెలిపారు.

## నవంబర్ 25 లోపు షట్టర్ల అద్దె కోసం టెండర్ ఫారం సమర్పించాలి

- ఖమ్మం డెయిరీ ఉపసంచాలకులు రవికుమార్

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** స్థానిక ఖమ్మం డెయిరీ ఆవరణలో నిర్మించిన 10 రూముల షట్టర్లు అద్దె ప్రాతిపదికన కేటాయించుటకు గాను నవంబర్ 25 మధ్యాహ్నం 3.00 గంటలలోగా టెండర్ ఫారాలు సమర్పించాలని ఖమ్మం డెయిరీ ఉప సంచాలకులు కే. రవికుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఖమ్మం డెయిరీ ఆవరణలో నిర్మించిన 10 రూముల షట్టర్లు నెలసరి అద్దె ప్రాతిపదికన కనిష్టంగా నెలకు 15 వేలు 18 శాతం జిఎస్టి తో కలిపి చెల్లించుటకు ఆసక్తి గలవారు ఒక వేయి రూపాయలు చెల్లించి, టెండర్ ఫారాలు స్వీకరించి, పూరించిన టెండర్ ఫారాలను నవంబర్ 25 మధ్యాహ్నం 3.00 గంటలలోపు ఖమ్మం పాల కేంద్రం, డిప్యూటీ డైరెక్టర్ కార్యాలయం నందు సమర్పించాలని అన్నారు.కలెక్టరేట్ నందు నవంబర్ 25న సాయంత్రం 4 గంటల 30 నిమిషాలకు టెండర్లను అదనపు కలెక్టర్ ఆధ్వర్యంలో తెరవడం జరుగుతుందని, వివరాలకు 9121160585, 9959877109 నందు సంప్రదించాలని ఖమ్మం డెయిరీ ఉప సంచాలకులు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## గ్రామ కార్యదర్శులు అప్రమత్తంగా ఉండండి

- తహాశీల్దార్ సునీతా ఎలిజబెత్



**ముదిగొండ అక్టోబర్ 29 (ప్రజా జ్యోతి)** మొంథా తుఫాను కారణంగా భారీ వర్షాలు ఉన్నందున జిల్లా కలెక్టర్ ఆదేశాలానుసారంగా పంచాయతీ కార్యదర్శులు గ్రామంలో వర్షాల కారణంగా ఎవరు బయటకు వెళ్ళకుండా చూడాలని తహసీల్దార్ సునీతా ఎలిజబెత్ అన్నారు.ఈ సందర్భంగా పండ్రేగుపల్లి మున్నేరు పరిసర ప్రాంతాలను పరిశీలించారు అలాగే వ్యవసాయ పనులకు గాని, చేపలు పట్టుటకు గానీ, పశువులను తీసుకొని గాని ఎవరూ వెళ్లరాదని, పాత ఇండ్లలో, కూలిపోయే ఇండ్లు ఖాళీ చేసి సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని సూచించాలని లేదా స్కూల్ లేదా గ్రామ పంచాయతీలో షెల్టర్ లలో ఉండాలని చాటింపు వేయించాలని అన్ని గ్రామ పంచాయతీ కార్యదర్శులు, గ్రామ పరిపాలన అధికారులు అందరూ హెడ్ క్వార్టర్స్ లో ఉండండి మరియు సంబదిత లైన్ డిపార్ట్మెంట్ హెడ్ క్వార్టర్ లో ఉండి ఎప్పటికి అప్పుడు పర్యవేక్షణ చేయాలని తెలియజేశారు. వారి వెంట రెవిన్యూ ఇన్స్పెక్టర్లు కళ్యాణి, జాని మియా గ్రామ పంచాయతీ కార్యదర్శి తులసి రామ్ ఉన్నారు.

## పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగకు సన్మానం

- ఖమ్మం ప్రెస్ క్లబ్ కమిటీ ఆధ్వర్యంలో మందకృష్ణ మాదిగకు ఘన సన్మానం



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** మాదిగ సామాజిక ఉద్యమ నేత మందకృష్ణ మాదిగ కు ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక పద్మశ్రీ అవార్డును అందజేసింది. మూడు దశాబ్దాల పాటు మాదిగ సామాజిక వర్గ ఉద్యమాన్ని విజయవంతంగా కొనసాగించి రిజర్వేషన్లను దక్కించుకున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ అవార్డుకు మందకృష్ణ మాదిగకు అందజేసిన విషయం విదితమే కాగా మందకృష్ణ మాదిగ బుధవారం ఖమ్మం పర్యటనకు వచ్చారు. ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి ఆధ్వర్యంలో ఖమ్మం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో జర్నలిస్టులు ఘనంగా మందకృష్ణ మాదిగను శాలువా కప్పి పుష్పగుచ్చాలతో ఘనంగా సన్మానం చేశారు. పద్మశ్రీ అవార్డు అందుకున్న అనంతరం ఖమ్మం ప్రెస్ క్లబ్ కు విచ్చేసిన సందర్భంగా మందకృష్ణ మాదిగను ప్రెస్ క్లబ్ కమిటీ ఆధ్వర్యంలో జర్నలిస్టులు ఘనంగా సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు,ప్రధాన కార్యదర్శి కొరకొప్పుల రాంబాబు, కోశాధికారి బిక్కి గోపి,జర్నలిస్టు యూనియన్ ఉపాధ్యక్షులు మందుల ఉపేందర్, చెరుకుపల్లి శ్రీనివాస్, సాయి, ఇసంపల్లి వెంకటేశ్వర్లు,పానకాలరావు, పెంటి వెంకటేశ్వర్లు, రామారావు, ఎస్ డి యాదగిరి,మంద వెంకటేశ్వర్లు, పూర్ణ, ఉపేందర్, సాయి, హుస్సేన్, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# జలమయంగా మారిన ప్రభుత్వ వైద్యశాల ప్రాంగణం

- దారితోచని స్థితిలో వైద్యశాలకు వచ్చిన రోగులు
- చుట్టుపక్కల ఇళ్లలోకి సైతం భారీగా చేరిన వర్షపు నీరు
- ప్రధాన రహదారికి ఇరువైపులా డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడం మే కారణం





**తిరుమలాయపాలెం, అక్టోబర్ 29, ప్రజాజ్యోతి :** తిరుమలాయపాలెం మండల కేంద్రంలో ప్రభుత్వ కార్యాలయాలను కలుపుతూ ప్రభుత్వ వైద్యశాల మీదు గా వెళ్లే ప్రధాన రహదారి జలమయంగా మారింది. గత ప్రభుత్వం తిరుమలాయపాలెం మండల కేంద్రం నుండి ప్రజల సౌకర్యార్థం ఆర్ అండ్ బి రోడ్డుని వరంగల్ హైవే నుండి తిరుమలాయపాలెం గ్రామం మధ్య నుండి ములకలపల్లి, చింతపల్లి తో పాటు పలు గ్రామాలకు అనుసంధానం గా రోడ్డును నిర్మించింది కానీ ఇరువైపులా డ్రైనేజీ వ్యవస్థను నిర్మించకపోవడం, వర్షపు నీరు వెళ్లేందుకు వీలుగా ప్రణాళికలు చేయకపోవడం వలన తిరుమలాయపాలెం మండల కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాల పరిసర ప్రాంత ప్రజలు వర్షాకాలం వస్తే చాలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. బుధవారం కురిసిన వర్షం కారణంగా వైద్యశాల ముందు భారీగా వరద నీరు చేరడంతో వైద్య సహాయం పొందడానికి వచ్చిన రోగులు, వైద్యశాల లోనికి వెళ్లలేని పరిస్థితితో తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు చుట్టుపక్క ఇళ్లలోకి కూడా భారీగా వరద నీరు చేరడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు తిరుమలాయపాలెం మండల కేంద్రంలోని ప్రధాన రహదారి ఇరువైపులా డ్రైనేజీ వ్యవస్థ లేని కారణంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు విషయం తెలుసుకున్న తహసీల్దార్ లూథర్ విల్సన్, ఎంపీడీవో షేక్ సిలార్ సాహెబ్, గ్రామపంచాయతీ సెక్రెటరీ సుజాత గ్రామపంచాయతీ సిబ్బంది హుటాహుటిన చేరుకొని జెసిబి సహాయంతో సహాయక చర్యలు చేపట్టారు చిన్న వర్షం పడిన ఇబ్బందికరంగా మారుతున్న ఈ పరిస్థితిని సంబంధిత ప్రభుత్వ అధికారులు, స్థానిక మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, స్పందించి శాశ్వత పరిష్కారంతో ఈ సమస్యను పునరావృతం కాకుండా సమస్యను పరిష్కరించాలని తిరుమలాయపాలెం మండల కేంద్ర ప్రజలు కోరుకుంటున్నారు.

## ఎస్ఐ వెంకటకృష్ణ ఆధ్వర్యంలో రింగ్ రోడ్డు రహదారికి మరమ్మత్తులు





**తల్లాడ, అక్టోబర్ 29 (ప్రజా జ్యోతి న్యూస్):** తల్లాడ ఎస్సై వెంకటకృష్ణ ఆధ్వర్యంలో ఉదయం నుంచి సాయంత్రం వరకు భారీగా కురిసిన వర్షానికి తల్లాడ రింగ్ రోడ్డు పక్కన ప్రధాన రహదారి భారీగా గుంటల పడి వర్షం నీరు నిలిచి పోయాయి. ఈ విషయం తెలుసుకున్న ఎస్ఐ తక్షణమే జెసిబి ద్వారా కంకర పోసి నీరు వెళ్లే విధంగా చర్యలు తీసుకున్నారు. అదేవిధంగా పెద్దపెద్ద గుంతలు ఉండటంతో వాటిని పూడ్చివేశారు. వర్షం వస్తే ఈ రహదారిలో వెళ్లాలంటే ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. దీంతో ఎస్ఐ ప్రత్యేక చొరవ తీసుకొని కంకర తెప్పించి గుంటలు పూడ్చి ప్రమాదాలు అరికట్టే మార్గం చేశారు. కానిస్టేబుల్ అజారుద్దీన్ దగ్గర ఉండి పనులను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో పలువురు సిబ్బంది ఉన్నారు.

## మొంథా భారీ తుఫాను కారణంగా కుదేలైన అన్నదాత

- అకాల వర్షంతో అపార నష్టం
- చేతికొచ్చిన పంట కళ్ళ ముందే నేలపాలు
- ప్రభుత్వం రైతులను ఆదుకోవాలని వేడుకలు



**తిరుమలాయపాలెం, అక్టోబర్ 29, ప్రజా జ్యోతి :** మొంథా భారీ తుఫాన్ కారణంగా బుధవారం తెల్లవారుజామున నుండి కురుస్తున్న ఎడతెరిపి లేని వానలకు తిరుమలాయపాలెం మండలంలో రైతులు కుదేలవుతున్నారు ఆరుగాలం కష్టపడి పండించిన పంట చేతికొచ్చే సమయానికి తుఫాను కారణంగా నీటిపాలు కావడంతో కన్నీరు మున్నీరుగా రైతులు విలపిస్తున్నారు. ముఖ్యంగా పత్తి పంట చేతికి రావడంతో కురుస్తున్న వర్షాలకు మొలక ఎత్తే అవకాశం ఉందని రైతులు వాపోతున్నారు ఆరుగాలం కష్టపడి పంట చేతికొచ్చే సమయానికి వర్షం కారణంగా రైతుల గోస అంత ఇంత కాదని చెప్పాలి తుఫాన్ చాలా నష్టాన్ని కలుగజేసి మండల రైతులను పెద్ద మొత్తంలో ఊబిలోకి నెట్టింది భారీ వర్షాల కారణంగా జనం జీవితాలను దెబ్బతీస్తూ పల్లె ప్రాంతాల్లో విస్తృతంగా పంట పొలాలను నాశనం చేసింది వరి, పత్తి, మిరప పంటలు తుఫాన్ తో పాటు గాలి వర్షం ముప్పుతో కిందపడిపోవడం వలన రైతులకు భారీగా ఆర్థిక నష్టం కలిగింది.

### రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

భారీ తుఫాన్ కారణంగా పంట నష్టపోయిన రైతులను రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని మండల రైతులు ముక్త కంఠంతో కోరుతున్నారు చేతికొచ్చిన పంట నేలపాలు కావడంతో వ్యవసాయ సాగుకు వేలాది రూపాయలు అప్పు తెచ్చి సాగు చేశామని వడ్డీ మందం కూడా వచ్చే పరిస్థితి లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు రాష్ట్ర ప్రభుత్వం నష్టపోయిన పంట వివరాలను నమోదు చేసి రైతులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

## ముస్లిం కాలనీ వాసుల సమస్య పరిష్కారంలో మధిర మెయిన్ ప్రెస్ క్లబ్ పాత్ర కీలకం



**మధిర ప్రజా జ్యోతి** తుఫాను వలన ఇళ్లల్లో చేరిన వరదనీరు పరిస్థితులను అధికారుల దృష్టికి తీసుకువెళ్లి ముస్లిం కాలనీ వాసులకు అండగా నిలిచిన మధిర మెయిన్ ప్రెస్ క్లబ్.బుధవారం ఉదయమే ముస్లిం కాలనీకి చేరుకొని ముస్లిం కాలనీ లో వరద పరిస్థితులను పరిశీలించి సోషల్ మీడియాలో వార్తలు ప్రచురించిన మెయిన్ ప్రెస్ క్లబ్.అధికారులు, కాలనీ వాసుల తో మధిర మెయిన్ ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు GV అరుణ్ ప్రచార కార్యదర్శి అర్జున్ ఉప కోశాధికారీ శ్రీ ధర్ సహాయ కార్యదర్శులు బాణాల శంకరాచారి సభ్యులు విజయ్ కలిసి ముస్లిం కాలనీకి వెళ్లి దగ్గరుండి జెసిబి తో సమస్య పరిష్కారం అయ్యే విధంగా కృషి చేశారు.ముస్లిం కాలనీకి చెందిన ప్రజలు కాలనీ లో వరద పరిస్థితిలను అధికారులకు చేరవేసి సమస్య పరిష్కారం అయ్యేందుకు ఉదయం నుండి సాయంత్రం వరకు దగ్గరుండి వార్తను సోషల్ మీడియా ద్వారా కృషి చేసిన మధిర మెయిన్ ప్రెస్ క్లబ్ కు ముస్లిం కాలనీ ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు..

# భారీ వర్షాల నేపథ్యంలో ఎర్రుపాలెం మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- ఎర్రుపాలెం ఎస్సై రమేష్ కుమార్




**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి** తుఫాన్ నేపథ్యంలో రెండు రోజుల పాటు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎర్రుపాలెం మండల ఎస్సై రమేష్ కుమార్ బుధవారం ఒక ప్రకటనలో కోరారు.వాతావరణ శాఖ సూచనల ప్రకారం బంగాళాఖాతంలో ఏర్పడిన మొంథా తుఫాన్ కారణంగా మన జిల్లాలోభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అన్నారు. అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నీటి వనరులలో నీటి నిల్వలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, ఎక్కడ ఎటువంటి ప్రమాదాలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని అన్నారు. మత్స్యకారులు ఎవరు చేపలు పట్టడానికి వెళ్ళవద్దని ఆయన సూచించారు. కల్వర్టులు దాటువద్దని, నీటి వనరుల సమీపంలో ప్రయాణాలు చేయవద్దని, అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. అత్యవసమైతే తప్ప ప్రజలు ఇండ్ల నుండి బయటకు రావద్దని ఎస్సై రమేష్ కుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## చేతికొచ్చిన పంట నీటి పాలు...

- తీవ్రంగా నష్టపోయిన రైతన్నలు..





**ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి :** మొంథా తుఫాన్ ప్రభావం వలన ఖమ్మం రూరల్ మండలంలో బుధవారం తెల్లవారుజాము నుంచి ఎడతెరిపి లేకుండా భారీ వర్షం పడుతుంది. దీంతో మండలంలో ప్రధాన పంటలైన వరి, పత్తి, మొక్కజొన్న, మిరప పంటలకు తీవ్ర నష్టం వాటిల్లిందని చెప్పాలి. ఆరుగాలం శ్రమించి పంట చేతికొచ్చే సమయానికి వర్షం కారణంగా నీట మునగడంతో రైతులు గోస అంత ఇంత కాదని చెప్పాలి. ఈసారి తుఫాన్ చాలా వేగంగా వహించి, రైతులను పెద్ద మొత్తంలో ఊబిలోకి నెట్టింది. బుధవారం నుంచి సాంత్వన లేని భారీ తుఫాన్ వల్ల భారీ వర్షాలు కురిసి జనం జీవితాలను దెబ్బ తీస్తూ పల్లె ప్రాంతాల్లో విస్తృతంగా పంట పొలాలను నాశనం చేసింది. ముఖ్యంగా , ఖమ్మం రూరల్, మండలాల్లో వరి, పత్తి, మిరప పంటలు గాలి తుఫానుతో పాటు వర్షం ముప్పుతో కింద పడిపోవడం వలన రైతులకు పెద్ద ఆర్థిక నష్టం కలిగింది. బుధవారం మధ్యాహ్నం వర్షం తగ్గడంతో కూసుమంచి వ్యవసాయ సహాయ సంచాలకులు ఎం సతీష్ మరియు మండల వ్యవసాయ అధికారి జే ఉమా నగేష్, వ్యవసాయ విస్తరణ అధికారులు రైతులతో కలిసి గుర్రాలపాడు, ఆరెంపుల గ్రామాలలో వర్షాల కారణంగా నేలకొరిగిన వరి పొలాలను సందర్శించడం జరిగింది. సుమారు 130 ఎకరాలలో తుఫాను మరియు గాలుల వలన వరి నేలకొరిగినట్లుగా పేర్కొనడం జరిగింది. కూసుమంచి వ్యవసాయ సహాయ సంచాలకులు సతీష్ మాట్లాడుతూ రైతులు తమ పొలాలలో ఉన్న అధిక నీటిని గండ్లు పెట్టి వెంటనే బయటకు పంపాలని సూచించారు. కోతకు దగ్గర ఉండి నేలకొరిగిన పనలు, నందు వర్షానికి గింజ మొలకెత్తకుండా ఉండడానికి ఐదు శాతం ఉప్పు ద్రవణాన్ని పిచికారి చేసినట్లయితే గింజలు మొలకెత్తకుండా నివారించుకోవచ్చు అని రైతులకు సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు ఆదర్శ్, వంశీ, రైతులు పాల్గొన్నారు.

# కల్లూరు మున్సిపాలిటీగా కొత్తగా రూపాంతరం చెందింది

- బిల్డ్ నౌ యాప్ ద్వారా ఆన్లైన్ లో నిర్మాణ అనుమతులు పొందాలి
- టౌన్ ప్లానింగ్ అధికారి ఇటికల భాస్కరరావు



**కల్లూరు అక్టోబర్ 29 ప్రజా జ్యోతి** కల్లూరు మున్సిపల్ పరిధిలో భవన నిర్మాణ అనుమతుల కోసం ఆన్లైన్ లో బిల్డ్ నౌ వెబ్ సైట్ లో మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని కల్లూరు మునిసిపాలిటీ టౌన్ ప్లానింగ్ అధికారి ఇటికాల భాస్కర్ తెలిపారు. 75 గజాల స్థలం లోపు 2 అంతస్తుల వరకు నిర్మించే రెసిడెన్షియల్ భవనాలకు కేవలం ఒక్క రూపాయితో ఇన్స్టంట్ రిజిస్ట్రేషన్ విధానం లో తక్షణ అనుమతి వస్తుంది. ఎలాంటి ఇంజనీరింగ్ ప్లాన్ అవసరం లేదు 26/8/2020 లోపు రిజిస్ట్రేషన్ అయిన లింక్ డాక్యుమెంట్ గల దస్తావేజులు, మార్కెట్ వాల్యూ సర్టిఫికెట్ ఆన్ లైన్ అప్లోడ్ చెయ్యాలి. మరియు 75 గజాల నుండి 598 గజాల స్థలం లోపు నిర్మించే 3 అంతస్తుల నివాస భవనాలకు ఎలాంటి ఇంజనీరింగ్ ప్లాన్ అవసరం లేదు అని అన్నారు.అన్ని వ్యాపార సముదాయాలకు,3 అంతస్తుల దాటి నిర్మించే నివాస భవనాలకు, 598 గజాలు దాటిన స్థలాల లో నిర్మించే భవనాలకు మాత్రం ఇంజినీర్ ప్లాన్ అప్లోడ్ చెయ్యాలి అన్నారు. 598 చదరపు గజాల కంటే తక్కువ వైశాల్యం గల స్థలం లో 2 అంతస్తుల లోపు నివాస భవనాలకు అప్లికేషన్ తో పాటు తగిన రుసుము ఆన్లైన్ లో చెల్లిస్తే ఇన్స్టంట్ అప్రూవల్ విభాగం లో తక్షణ అనుమతి వస్తుంది అనంతరం మున్సిపల్ అధికారులు తనకీ చేసి అన్ని కరెక్ట్ గా ఉంటే 21 రోజుల్లో ఫైనల్ అనుమతి ఇస్తారు.ఒక వేళ తిరస్కరణకు గురైతే మీరు రుసుము చెల్లించిన బ్యాంకు అకౌంట్ కి ఆటోమేటిక్ గా జమ అవుతుంది.కమర్షియల్ భవనాలకు,598 చదరపు గజాలు దాటిన స్థలం లో నిర్మించే భవనాలకు, 3 అంతస్తుల దాటిన భవనాలకు మాత్రం సింగిల్ విండో విభాగం లో అధికారులు 21 రోజుల్లో క్షేత్ర పరిశీలన చేసి అన్నీ సవ్యంగా ఉంటే రుసుము చెల్లించమని సెల్ ఫోన్ ద్వారా సమాచారం ఇస్తా రు.అప్పుడు మాత్రమే చెల్లించాలి. 239 చదరపు గజాలు దాటిన స్థలంలో నిర్మించే నివాస భవనాలకు , 3 అంతస్తుల పైగా నిర్మించే నివాస భవనాలకు, అన్నీ కమర్షియల్ భవనాలకు 10% మోర్ట్గేజ్ చేయవలసి ఉంటుంది. దరఖాస్తులను మీ ఇంటి నుండి గాని, మీ సేవ సెంటర్ నుండి గాని పంపించవలసి ఉంటుంది. అనుమతుల కోసం దళారులను సంప్రదించ వద్దు.దరఖాస్తు తో పాటు ఆన్లైన్ లోపొందుపరచాల్సిన దస్తావేజులు

1).స్థలం రిజిస్ట్రేషన్ కాగితాలు,
2).26/8/2020 లోపు రిజిస్ట్రేషన్ చేయబడిన లింక్ డాక్యుమెంట్.
3).మార్కెట్ వాల్యూ.
4). ఉంటే ఎల్ ఆర్ ఎస్ కాపీ.
5).ఉంటే 1/1/85 లోపు చెల్లించిన ఇంటి పన్ను లేదా పాత పర్మిషన్ కాపీ..ఇవి రెండూ లేకుంటే ఎల్ఆర్ఎస్ రుసుము చెల్లించాలి.ఇంకా ఏమైనా సందేహాలు ఉంటే మున్సిపల్ కార్యాలయంలో సంపాదించవచ్చు అని తెలిపారు.

## మొంథా తుఫాన్ ప్రభావంతో ఎడతెరిపి లేని వర్షం జనజీవనం అస్తవ్యస్తం

- ఇండ్ల కే పరిమితమైన ప్రజలు
- మండలంలో స్పందించి మరమ్మతులు చేయించిన
- తహసిల్దార్ లూథర్ విల్సన్, ఎంపీడీవో షేక్ సిలార్ సాహెబ్



**తిరుమలాయపాలెం, అక్టోబర్ 29, ప్రజా జ్యోతి :** మండల వ్యాప్తంగా మంగళవారం రాత్రి నుంచి కురుస్తున్న ఎడతెరిపిలేని వర్షంతో జనజీవనం అస్తవ్యస్తంగా మారింది మంగళవారం రాత్రి నుంచి గ్రామాల్లో బుధవారం సాయంత్రం వరకు ఉదయం 8:30 నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు 88.9% వర్ష పాతం నమోదయినట్లు సంబంధిత అధికారులు తెలిపారు బుధవారం ఉదయం నుంచి వివిధ పనులకు వెళ్లవలసిన ప్రజలు ఇండ్లకే పరిమితమయ్యారు భారీ వర్షానికి మండల పరిధిలోని పలు ప్రధాన వాగులు పొంగి వర్షపు నీరు రహదారులపై ప్రవహించడంతో రాకపోకలకు ఇబ్బందులు ఎదురయ్యాయి మండల పరిధిలోని పిండిప్రోలు, సుబ్లేడ్, తిరుమలాయపాలెం, బీరోలు, కాకరవాయి, బచ్చోడు, పాతర్ల పాడు, వెదుళ్ళ చెరువు, కేశవాపురం, పాతర్ల పాడు, హైదర్ సాయిపేట, తిప్పారెడ్డి గూడెం, కొక్కిరేణి, ఎర్రగడ్డ, తిమ్మక్కపేట, తాళ్ళచెరువు, సోలిపురం, పైనంపల్లి గ్రామాల్లో వర్షం ఎడతెరిపి లేకుండా కురవడంతో వీధులన్నీ జలమయమయ్యాయి దీంతో ప్రజలు తీవ్ర అవస్థలు ఎదుర్కొన్నారు ఈ సందర్భంగా తహసిల్దార్ లూథర్ విల్సన్, ఎంపీడీవో షేక్ సిలార్ సాహెబ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వాతావరణ శాఖ రెండు రోజుల పాటు రాష్ట్రంలో ఎడతెరిపిలేని వర్షాలు వస్తాయని ప్రకటించిన సందర్భంగా మండల పరిధిలోని గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రాత్రి సమయాల్లో బయటికి వెళ్లొద్దని ప్రధాన రహదారి వెంబడి వెళ్లే వాహనదారులు విద్యుత్ స్తంభాలకు, వైర్లకు దూరంగా, జాగ్రత్తగా ఉండాలని వారు సూచించారు మండల కేంద్రంలోని సిహెచ్సి ఆసుపత్రికి వెళ్లే రోడ్డు లో భారీ వర్షానికి ఎక్కడికక్కడ నీళ్లు నిలిచి వరద నీరు ఇండ్లలోకి చేరడంతో తహసిల్దార్ లూథర్ విల్సన్, ఎంపీడీవో షేక్ సిలార్ సాహెబ్, రెవిన్యూ ఇన్స్పెక్టర్లు సుధీర్, లక్ష్మణ్ స్పందించి జెసిబి సాయంతో వర్షపు నీరు బయటికి వదిలారు దీనికి శాశ్వత పరిష్కారం సైడ్ కాలువ నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు మండల పరిధిలోని రైతులు పత్తి వరి పంట ఇదే వర్షాలు మరికొన్ని రోజులు వస్తే తీవ్ర నష్టం వాటిల్లుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## సన్న బియ్యం సరఫరా సజావుగా జరగాలి

- ఖమ్మం రూరల్ మండలం ముత్తగూడెంలో ఎం.ఎల్.ఎస్. పాయింట్ ను ప్రారంభించిన అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డి..





**ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి:** ఖమ్మం రూరల్ మండలంలోని ఎం.ఎల్.ఎస్. పాయింట్ నుంచి రేషన్ షాపు లకు సన్న బియ్యం సరఫరా సజావుగా జరిగేలా చూడాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు.అదనపు కలెక్టర్, ఖమ్మం రూరల్ మండలం ముత్తగూడెంలో బుధవారం ఎం.ఎల్.ఎస్. పాయింట్ ను ప్రారంభించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ రేషన్ షాపులకు సన్న బియ్యం సరఫరా సకాలంలో పూర్తి చేసేందుకు ఏర్పాటు చేసిన ఎం.ఎల్.ఎస్. పాయింట్ లను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఖమ్మం రూరల్, తిరుమలాయపాలెం, చింతకాని మండలాలకు సంబంధించి బియ్యం పంపిణీ కి స్థానిక నర్తకి థియేటర్ వద్ద ఉన్న ఎంఎల్ఏ పాయింట్ ను ముత్తగూడెం కు తరలించి, బుధవారం ప్రారంభించినట్లు అదనపు కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ శ్రీలత, సంబంధిత అధికారులు, రేషన్ డీలర్లు, తదితరులు పాల్గొన్నారు.